క్లుప్తంగా

నకిరేకల్ బాలుడికి వేద పట్టా



వేద పట్టా అందుకుంటున్న లక్ష్మీ వైష్ణవ

నకిరేకల్ : మున్సిపల్ కేంద్రానికి చెందిన పద మూడు సంవత్సరాల వేద విద్యార్థి సుద్దాల లక్ష్మీ వైష్ణవ శర్మ వేద పట్టా పొందాడు. ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు సిద్ధిపేట జిల్లా చేర్యాలలోని శృంగేరి శంకరమఠంలో రుగ్వేదం, యజుర్వేదం, వేదం సామ వేదం, శుకల యజుర్వేదం, నాలుగు వేదాలతోపాటు వేదాల్లో ఉండే శాఖలపై 50 వేద ఘన పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న వేద పాఠశాల విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు. ఈ పోటీల్లో నకిరేకల్‌కు చెందిన సుద్దాల వంశీ కుమారుడు లక్ష్మీ వైష్ణవ శర్మ మూలం అనే పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి వేద పట్టా పొందారని జిల్లా నుంచి పాల్గొన్న వేద పండితుడు చేగియం రాఘవ శర్మ తెలిపారు. నార్కట్‌పల్లి పట్టణ సమీపంలోని గోపలాయపల్లి గుట్టపై గల వేద పాఠశాలలో లక్ష్మీ వైష్ణవ శర్మ వేద విద్యను అభ్యసిస్తున్నాడు.

నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు ఘన స్వాగతం



స్వాగతం పలుకుతున్న నాయకులు

నకిరేకల్ : మండలంలోని పాలెం గ్రామంలో గల శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో బీసీ ఆర్థిక సంక్షేమ సంస్థ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదివారం పూజలు చేశారు. అనంతరం నకిరేకల్‌లోని శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక కల్లుగీత సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ గౌడ్‌కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. మాద గోని సైదులుగౌడ్, గుండు వెంకన్న, చిలుకూరి శ్రీనివాస్, భూపతి వెంకటనారాయణ, చన గాని రవిగౌడ్, కొండ యాదగిరి, మాదగోని వెంకన్న, కొండ శ్రీను, కొండ వెంకన్న, సమ్మెట నగేష్, గోపగాని నాగరాజు, నవీన్, గిరి, ఉదయ్, రమేష్, తరుణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ వైద్యుల ప్రకాశ్ ఇటీవల మృతి చెందాడు. ప్రకాశ్ కుటుంబాన్ని సహచర ఉద్యోగులు ఆదివారం పరామర్శించి ప్రకాశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాష్ కుటుంబానికి రూ.45 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో కట్టగూరి వెంకటేశ్వర్లు, గుండ్లపల్లి పరమేశ్ పాల్గొన్నారు.

పట్టపగలే విద్యుత్ వెలుగులు



మునుగోడులో పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు

మునుగోడు: ప్రతినెలా గ్రామ పంచాయతీలకు లక్షల రూపాయల విద్యుత్ బిల్లులు వస్తున్నప్పటికీ విద్యుత్ ఆదా చేయాలనే ఆలోచన సంబంధిత అధికారులకు రావడం లేదు. మునుగోడు పట్టణంలో వీధి లైట్లు ఉదయం, రాత్రి అనే తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతూనే ఉన్నాయి. దీంతో మునుగోడు గ్రామ పంచాయతీకి ప్రతినెలా రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు విద్యుత్ బిల్లు వస్తోంది. అంతే కాకుండా నిరంతరాయం లైట్లు వెలుగుతుండడంతో అతి త్వరగా కాలిపోతున్నాయి. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పట్టపగలు వీధి లైట్లు వెలగకుండా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛతా హీ సేవ

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆదివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. కాలనీవాసులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. లింగోజిగూడెంలోని చింతకుంట పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, సిబ్బంది మహబూబ్ అలీ, మహేష్, కుమారస్వామి, బుచ్చిరాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

చెరువే డంపింగ్ యార్డు!

- గతంలో కేటాయించిన స్థలం ఆక్రమణ
- దరఖాస్తు చేసుకున్నా సరైన స్థలం కేటాయించని రెవెన్యూ అధికారులు
- ప్రస్తుతం చెరువులో చెత్త పారబోస్తున్న పంచాయతీ సిబ్బంది



నార్కట్‌పల్లిలో డంపింగ్ యార్డుకు స్థలం లేక చెరువులో పోసిన చెత్త

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలంలో కొన్నేళ్లు ఉపయోగించిన డంపింగ్ యార్డు ఆక్రమణకు గురైంది. ప్రస్తుతం డంపింగ్ యార్డు లేకపోవడంతో నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామంలోని చెరువులోనే చెత్త వేస్తున్నారు. దీంతో చెరువు చెత్తతో నిండిపోతోంది.

ఉపాధిహామీ నిధులతో..

2012 సంవత్సరంలో సర్వే నంబర్ 481లో 10 గుంటల ప్రభుత్వ భూమిని కలెక్టర్ ఆదేశాల మేరకు నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీకి రెవెన్యూ అధికారులు కేటాయంచారు. ఆ భూమి జాతీయ రహదారి సమీపాన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ఆర్చీ ఎదురుగా ఉంది. ప్రభుత్వం కేటాయించిన 10 గుంటల భూమిలో గ్రామ పంచాయతీ అధికారులు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి కలెక్టర్‌తో ప్రారంభించారు. ఆనాటి నుంచి 2019 వరకు గ్రామ పంచాయతీ వారు డంపింగ్ యార్డులోనే చెత్తను పారబోసేవారు.

డంపింగ్ యార్డు పూడ్చివేత

2019వ సంవత్సరం చివరలో కొంత మంది డంపింగ్ యార్డు భూమిని ఆక్రమించారు. దీంతో డంపింగ్ యార్డును గుర్తు తెలియని వ్యక్తులు పూడ్చివేసినట్లు గ్రామ పంచాయతీ అధికారులు నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో రెవెన్యూ శాఖలో పనిచేసిన కొంత మంది అధికారులు.. రాజకీయ నాయకుల ఒత్తిడితో డంపింగ్ యార్డుకు కేటాయించిన భూమిని ఆక్రమించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అయినా రెవెన్యూ అధికారుల పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు.

చెత్తను చెరువులో వేస్తున్న సిబ్బంది

ప్రస్తుతం నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీలో దాదాపు 16 వేల జనాభా ఉన్నారు. డంపింగ్ యార్డు లేకపోవడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతిరోజు సేకరించిన చెత్తను గ్రామానికి చెందిన చెరువులో వేస్తున్నారు. దానిని రెండు మూడు రోజులకు ఒకమారు కాల్చివేస్తున్నారు. నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ ఆ స్థలం అక్రమార్కుల చేతిలో ఉంది. ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించి డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాం



నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీలో డంపింగ్ యార్డు ఏర్పాటుకు స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులకు ఆరు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నాం. అధికారులు గతంలో కేటాయించిన స్థలం త ప్పు అంటూ మరో స్థలం కేటాయించారు. అందులో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధం చేయగానే ఓ వ్యక్తి అడ్డుకున్నాడు. రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామానికి సమీపాన స్థలం కేటాయించాలి.

– సుభానొద్దీన్, గ్రామకార్యదర్శి, నార్కట్‌పల్లి

డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాలి



నార్కట్‌పల్లిలో డంపింగ్ యార్డుకు ప్రభుత్వ స్థలం లేకపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం. డంపింగ్ యార్డుకు చెరువును ఉపయోగించడం వల్ల భవిష్యత్‌లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయి. నార్కట్‌పల్లి పట్టణంలో డంపింగ్ యార్డుకు స్థలం కేటాయింపు విషయమై గతంలోనే కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశాం. సంబంధిత అధికారులు పరిశీలించి నార్కట్‌పల్లిలో డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాలి.

–దూదిమెట్ల సత్తయ్య, నార్కట్‌పల్లి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతాం



కట్టంగూర్ : మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

కట్టంగూర్: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం గ్రామంలో ఆదివారం జరిగిన సీపీఎం గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా సీపీఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిలుముల కృష్ణయ్య, గంట వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సభలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు కక్కిరేణి రామస్వామి, చిలుమల రామస్వామి, హేమంతయ్య, భిక్షం, దశరథ, సుధాకర్ పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

నకిరేకల్ : రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. నకిరేకల్ మండలం ఓగోడు గ్రామంలో ఆదివారం జరిగిన సీపీఎం గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, విజేందర్, అక్కెనపల్లి సైదులు, పల్లె బోయిన రాములమ్మ, ఉపేందర్, బూసాని తిరుపతయ్య, రామనర్సయ్య, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రక్షిత మంచినీటిని అందించాలి

చిట్యాల: మున్సిపాలిటీలోని వెంకటాపురంకు(ఆరో వార్డు) రక్షిత మంచినీటిని అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో వెంకటాపురంలో ఆదివారం జరిగిన సీపీఎం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెంకటాపురంకు నిత్యావసరాలకు ఉపయోగించే నీటితోపాటు కృష్ణా తాగునీరు కలిసిపోయి ఇళ్లకు సరఫరా అవుతోందన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల కమిటీ సభ్యుడు మాదరబోయిన వెంకన్న, చిరబోయిన గట్టయ్య, అవిశెట్టి కిరణ్, మహేష్, విజయ్, వెంకన్న, పద్మ, సత్తమ్మ, రాములమ్మ, అండాలు పాల్గొన్నారు.

గణపతి లడ్డూ ప్రసాదం పంపిణీ చేసిన నాగం



ఉపాధ్యాయులకు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని ఒకటో నంబర్ విగ్రహం వద్ద గణపతి లడ్డూను రూ.పదమూడున్నర లక్షలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి దక్కించుకున్న విషయం తెలిసిందే. కాగా నల్లగొండ పట్టణంలోని సెయింట్ ఆల్ఫోన్సస్ హైస్కూల్లో ఆదివారం ఉపాధ్యాయులకు లడ్డూ ప్రసాదాన్ని నాగం వర్షిత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, పట్టణంలో లడ్డూ ప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

గుడి, బడి నిర్మాణానికి సహకరిస్తా

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని సత్కరిస్తున్న ఊట్కూరు గ్రామస్తులు

నకిరేకల్ : తన సొంత గ్రామం శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో గుడి, బడి నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు. ఆదివారం నకిరేకల్‌లో ఊట్కూరు గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, ఎమ్మెల్యే చిన్ననాటి స్నేహితులు వేముల వీరేశాన్ని కలిశారు. ఈ సందర్భంగా ఊట్కూరు గ్రామంలో శివాంజనేయ ఆలయం నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టిన ఊరిలో గుడి, బడి నిర్మించి ఆధ్యాత్మికత, విజ్ఞానాన్ని అందిస్తానని తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: పట్టణానికి చెందిన 20 మందికి మంజూరైన రూ.11 లక్షల 76 వేల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా బాధితులు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం సహాయ నిధి మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే లతీఫ్, ఆకుతోట వెంకటేశ్వర్లు, కర్నాటి మల్లేష్, బొడ్డుపల్లి శంకర్, కంచర్ల శ్రవణ్‌గౌడ్, బల్గూరి సతీష్ గౌడ్, కొండాపురం అరుణ్, రామలింగయ్య నల్లగొండ పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి పాటుపడాలి



బీజేపీ సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న జమ్ము రమేశ్

శాలిగౌరారం: మండలంలో బీజేపీ బలోపేతానికి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని బీజేపీ మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్ అన్నారు. శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ నాయకులు మాదగోని కృష్ణయ్య, కొండ్రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, కత్తుల వెంకన్న, మాదగోని సత్యనారాయణ, జోలం నాగరాజు పాల్గొన్నారు.

చెరువులు నిండినా.. బీళ్లుగానే భూములు



నీటితో కళకళలాడుతున్న మాధారంకలాన్ రామసముద్రం చెరువు



మాధారంకలాన్ జంట చెరువుల కింద గడ్డి మొలిచి బీళ్లుగా మారిన భూములు

- ఆలస్యంగా నిండిన మాధారంకలాన్ జంట చెరువులు
- వానాకాలం పంటను కోల్పోయిన రైతులు
- రాచకాల్వను అభివృద్ధి చేయకపోవడమే కారణమని ఆరోపణలు

శాలిగౌరారం: కాలం కలిసి రాకపోవడంతో ఆయకట్టు భూములు బీళ్లుగానే మిగిలిపోయాయి. పంటసాగు కోసం ఎన్నో ఆశలతో ఎదురు చూసిన రైతులకు అడియాశలుగానే మిగిలిపోయాయి. సీజన్ ముగిసే సమయంలో చెరువుల్లోకి సరిపడా నీరు వచ్చినా ఆయకట్టు రైతులు పంటకాలాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఇది శాలిగౌరారం ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న మండలంలోని మాధారంకలాన్ రామ, నీల సముద్రం జంట చెరువుల పరిస్థితి.

సాగువిస్తీర్ణం 1234 ఎకరాలు

శాలిగౌరారం మండలంలోని మాధారంకలాన్‌లో రామసముద్రం చెరువు, నీల సముద్రం చెరువు అనే రెండు జంట చెరువులు ఉన్నాయి. ఆయా చెరువుల పూర్తి విస్తీర్ణం 615 ఎకరాలు. నీటిసామర్థ్యం 12 అడుగులు. ఆయా జంట చెరువుల కింద మండలంలోని మాధారంకలాన్, ఇటుకులపహాడ్ గ్రామాలతోపాటూ నకిరేకల్ మండలం ఓగోడు గ్రామాలకు చెందిన 1234 ఎకరాల ఆయకట్టు ఉంది. గత వేసవిలో జంట చెరువులు డెడ్ స్టోరేజీకి చేరుకున్నాయి.

ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండకపోవడంతో..

శాలిగౌరారం ప్రాజెక్టుకు అనుసంధానం(గొలుసు కట్టు) ఉన్న రామ, నీల సముద్రం చెరువుల్లోకి శాలిగౌరారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి అలుగులు పోసినప్పుడే వరదనీరు వచ్చి చేరుతుంది. నీరు చేరడానికి మరో మార్గం లేకపోవడంతో జంట చెరువులు కనిష్ట నీటిమట్టానికి పడిపోయాయి. ఫలితంగా ఆయకట్టు భూములు బీళ్లుగానే ఉండిపోయాయి. ఈ నెల 10న శాలిగౌరారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి అలుగులు పోయడంతో మాధారంకలాన్ రామ, నీల సముద్రం జంట చెరువులలోకి వరదనీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ఆయా జంట చెరువులు పూర్తిస్థాయిలో నిండాయి. వానాకాలం పంటకు సాగునీరు అందకున్నా కనీసం యాసంగి పంటకైనా సాగునీరందే అవకాశం రావడంతో ఆయకట్టు రైతులు ఆశలు సజీవంగానే ఉన్నాయి.

చెరువు తూములను అభివృద్ధి చేయాలి



మాధారంకలాన్ రామ నీల సముద్రం జంట చెరువుల్లోకి సకాలంలో వరదనీరు వచ్చి చేరాలంటే శాలిగౌరారం ప్రాజెక్టు రాచకాల్వను పూర్తిగా అభివృద్ధి చేయాలి. అదే విధంగా జంట చెరువుల తూముల నుంచి నీరు వృథా కాకుండా షట్టర్లను అభివృద్ధి చేయాలి. ఈ చెరువుల్లోకి వరదనీరు వచ్చి చేరేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో చెరువులు అండుగంటి రైతులు వానాకాలం పంటను కోల్పోయారు.

-నోముల జనార్దన్, మాజీ ఎంపీటీసీ, మాధారంకలాన్

నీటి వృథాను అరికట్టాలి



నీటి పారుదలశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే రామనీల సముద్రం జంట చెరువుల్లోకి సకాలంలో చుక్క నీరు వచ్చి చేరలేదు. గడిచిన వేసవికాలంలో శాలిగౌరారం ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరే రాచకాల్వ ద్వారా నీటి వృథా కావడంతో ప్రాజెక్టు నిండకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. అధికారులు నీటి వృథాను అరికడితే శాలిగౌరారం ప్రాజెక్టు ద్వారా మాధారంకలాన్ జంట చెరువుల్లోకి వరదనీరు వచ్చి చేరేది.

-జేరిపోతుల చంద్రమౌళి, రైతు, మాధారంకలాన్

108 సర్వీస్‌లో ఉత్తమ అవార్డు

వేములపల్లి(మాడ్గులపల్లి): మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన బొంగర్ల మహేష్ 108 సర్వీస్‌లో రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యాడు. ఆదివారం నకిరేకల్‌లో నిర్వహించిన సమావేశంలో సోమేష్ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మధు తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నల్లగొండ టౌన్: సమ్మేళనంలో పాల్గొన్న తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు



నల్లగొండ టౌన్: సమ్మేళనంలో పాల్గొన్న భారత్ విద్యానికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



చిట్యాల : ఠాగూర్ విద్యాలయం 1998-99 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు



చిట్యాల: వట్టిమర్తి జెడ్పీహెచ్ఎస్ 2001-02 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి



పురస్కారాలు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులు

చిట్యాల: ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు చిట్యాలలో ట్రస్మా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చిట్యాల మండల వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో ఉత్తమ బోధన అందిస్తున్న 28 మంది ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ముక్కాముల రామ్మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రవీందర్‌రెడ్డి, చిట్యాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ.జమీరొద్దీన్, వలిగొండ శంకర్, వివిధ ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు పత్తి రైతుల పరేషాన్



దుబ్బకాల్వలో ఎర్రబారిన పత్తి చేను

మునుగోడు: మండలంలో పత్తి పంట సాగు చేసిన రైతన్నలు వర్షాలకు ఆందోళన చెందుతున్నారు. రైతులు సాగు చేసిన పత్తి చేలు ఏపుగా పెరిగి మంచి కాయ, పూతకు చేరుకున్నాయి. కానీ ఇటీవల ప్రతిరోజూ చిన్నపాటి జల్లులు కురుస్తుండడతో పత్తి చేలల్లో నీరు నిల్వ ఉండి చేలు ఎర్రబారిపోయాయి. అంతే కాకుండా పూత రాలిపోవడంతోపాటు గతంలో కాచిన కాయలు పాచిపోయి, పగిలిన పత్తి నల బారిపోయింది. దీంతో తమకు ఈ ఏడాది దిగుబడి వచ్చేది కష్టమేనని రైతులు వాపోతున్నారు. మునుగోడు మండలంలోని దాదాపు 20 వేల మంది రైతులు ఈ ఏడాది దాదాపు 36 వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. అందులో దాదాపు 20 వేల ఎకరాల్లో నీరు నిల్వ ఉండి ఆ పంట చేలు ఎర్రబారి రైతన్నలను కంట తడిపెట్టిస్తున్నాయి.